ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.11.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ఇమాజినేషన్, సృజనాత్మక హబ్ గా హైదరాబాద్ మారిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

2. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తేదీ దగ్గర పడుతుండటంతో... రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి.

3. సైనిక అవసరాల కోసం ఇస్రో రేపు ప్రయోగించనున్న "జీశాట్-7ఆర్-సీఎంఎస్-03" భారీ ఉపగ్రహానికి ఈ సాయంత్రం కౌంట్ డౌన్ మొదలవుతుంది.

**4.** అకాల వర్షాలకు రంగు మారిన పత్తి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ డిమాండ్ చేసింది.

**శ్రీధర్ బాబు**

మన హైదరాబాద్... దేశ ఇమాజినేషన్ , సృజనాత్మక హబ్ గా మారిందని ఐటీ శాఖ మంత్రి శ్రీధరబాబు అన్నారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఇండియా జాయ్ 2025 సదస్సులో మాట్లాడుతూ అయనీ విషయం చెప్పారు. దేశంలోని గేమర్స్ లో నాలుగోవంతు హైదరాబాద్ లోనే ఉన్నారనీ, 400 పైగా గేమింగ్ స్టూడియోలు ఉన్నాయని చెప్పారు. OTT ల వృద్ధి కూడా 35 శాతంగా నమోదైందన్నారు. గేమింగ్ రంగం మరో రెండేళ్ళలో ఆరు బిలియన్ డాలర్లకు చేరుతుందని మంత్రి చెప్పారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ఇమాజినేషన్ కేంద్రాన్ని

హైదరాబాద్ లో నిర్మించెందుకు ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తుందని , ఇందుకు సినిమా నిర్మాణ సంస్థలు, సినిమా విద్యా సంస్థలు కలసి పనిచేయాలనీ చెప్పారు.

**S/B … SRIDHAR BABU**

మీడియా ఎంటర్ టెయిన్ మెంట్ రంగంలో ప్రపంచ సాఫ్ట్ పవర్ గా దేశం ఎదుగుతోందని, కేంద్ర సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు చెప్పారు. ముంబయిలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇనస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ క్యాంపస్ లను హైదరాబాద్ సహా దేశంలో పలు ఇతర ప్రాంతాలకూ త్వరలో విస్తరించనున్నట్లు సంజయ్ జాజు చెప్పారు. సినీనటుడు తేజ మాట్లాడుతూ… ప్రభుత్వాల ప్రోత్సహం , అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం , పరికరాలతో అంతర్జాతీయ ప్రేక్షకులను చేరుకోవటం తెలుగు సినిమాకు సులభం అయిందని చెప్పారు. ఇండియాజాయ్ కాంక్లవ్ కు 30 వేలమంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా IICT, THub ఒక MoU కూడా సంతకాలు చేశాయి.

MSL

**జూబ్లీహిల్స్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సమయం దగ్గర పడుతుండటంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈరోజు సాయంత్రం 7 గంటల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారంలో పాల్గొంటారు. బోరబండ , ఎర్రగడ్డ డివిజన్లలో ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున ప్రచారం చేయనున్నారు. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఈ ఉదయం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాదయాత్ర చేశారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ… జూబ్లీహిల్స్ లో డ్రైనేజీ , రోడ్లు, తాగునీటి సమస్యలు ఉన్నాయని అన్నారు. బీజేపీని గెలిపిస్తే నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తామని ఓటర్లకు చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరఫున ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు ప్రచారంలో నిర్వహిస్తున్నారు. ఈ మూడు ప్రధాన పార్టీల నాయకులు , కార్యకర్తలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కాగా , జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెలువడనున్నాయి.

డెస్క్

**హైడ్రా**

హైదరాబాద్ శేరిలింగంపల్లి - అమీన్‌పూర్ సరిహద్దుల్లోని పీజేఆర్ రోడ్డు సమీపంలో అక్రమంగా నిర్మించిన ఓ ఐదు అంతస్థుల భవనాన్ని హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. మియాపూర్ సర్వే నంబర్ 101లోని ప్రభుత్వ స్థలం , దాదాపు 800 గజాలను ఆక్రమించి ఈ నిర్మాణాన్ని చేపట్టన్నట్టు అధికారులు గుర్తించారు. ప్రైవేట్ భూమి సర్వే నంబర్లు చూపించి , అక్రమ నిర్మాణం చేశారని స్థానికులు ప్రజావాణి ద్వారా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు కూల్చివేతలు చేపట్టారు.

పీటీసీ, హైదరాబాద్

**తొక్కిసలాట**

శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ ఉదయం జరిగిన తొక్కిసలాటలో 7 గురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఏకాదశి పర్వదినం కావడంతో ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడమే ఈ విషాదానికి కారణమైం దని సమాచారం. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి వేగంగా , సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించా రు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరిన్ని వివరాలు అందవలసి ఉంది.

డెస్క్

**తుమ్మల నాగేశ్వరరావు**

ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ భవనాల నిర్వాహణ సరిగా లేకపోవడంపై వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని కార్పొరేషన్ కార్యాలయంలో మంత్రి ఆకస్మిక ఈరోజు తనిఖీలు చేశారు. భవనాలు నిర్వహణ సరిగా లేదని , సమయ పాలన పాటించన సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

Desk

**గద్వాల - హాస్టల్ ఫుడ్ పాయిజనింగ్**

గద్వాల జిల్లా ఇటిక్యాల ధర్మవరం గ్రామంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో నిన్న రాత్రి ఆహారం విషమించండంతో సుమారు 50 మంది విద్యార్థులు అస్వతకు గురయ్యారు. వసతీ గృహంలో మొత్తం 150 మంది విద్యార్థులు ఉండగా అస్వస్తతకు గురైన వారందరినీ వెంటనే గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 20 మంది డాక్టర్లు విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , అదనపు కలెక్టర్ నర్సింగరావు , ఆర్ డి ఓ అలివేలు , ఆస్పత్రిలో ఉన్న విద్యార్థులను పరామర్శించి , వైద్య సేవలను పర్యవేక్షించారు.

పీటీసీ, గద్వాల

**ట్రాఫిక్**

హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి-65పై నల్లగొండ జిల్లా చిట్యాల రైల్వే వంతెన కింద భారీగా వరద నీరు చేరడంతో ట్రాఫిక్ జామైంది. దీంతో పెద్దకాపర్తి నుంచి చిట్యాల వరకు 5 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

డెస్క్

**ఇస్రో**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో భారీ ప్రయోగానికి సిద్ధమైంది. రేపు సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు 4 వేల 4 వందల 10 కేజీల జీశాట్-7ఆర్ (సీఎంఎస్-

03) ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. అత్యంత బరువైన పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్లే ఇస్రో బాహుబలిగా పేరుగాంచిన ఎల్వీఎం3-ఎం5 (మార్క్3) రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెడతారు. ఈ సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు నెల్లూరు జిల్లా శ్రీహరికోటలో కౌంట్ డౌన్ ప్రారంభించినున్నారు. భారత సైనిక అవసరాల కోసం ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఇస్రో అభివృద్ధి చేసింది.

**డెస్క్**

**మొంథా అంచనా**

ఖమ్మం జిల్లాలో 43 వేల 104మంది రైతులకు సంబంధించి 62,400 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా కోత , పొట్టదశలోని వరి పొలాలు కొన్నిచోట్ల నీటిలో మునగగా , మరి కొన్ని నేలబారాయి. దీంతో ప్రభుత్వం ప్రకటించిన పదివేల పరిహారం కన్నా ఎక్కువ పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ఖమ్మం జిల్లా నుంచి రైతు బానోతు నాగమణి మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

బైట్ ... బానోతు నాగమణి

పీటీసీ, ఖమ్మం

**ఈటల రాజేందర్**

హన్మకొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన మొక్కుబడిగా సాగిందని బీజేపీ పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విమర్శించారు. వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. హన్మకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ లో వర్షాలకు దెబ్బతిన్న వరి పత్తి పంటలను కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవ లక్ష్మీ నరసయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ... అకాల వర్షాలకు రైతులు ఇబ్బంది పడుతున్నా... ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందన్నారు. రంగు మారిన పత్తి, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పీటీసీ, వరంగల్

**వాతావరణం**

రాష్ట్రంలో పలు జిల్లాల్లో అక్కడక్కడా ఈరోజు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి మెదక్ , నిజమాబాద్, నల్లగొండ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని , రేపు హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలియజేసింది.

పీఎన్

**వరంగల్ గ్రీస్ ఫీల్డ్**

గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణానికి సర్వే నిర్వహిస్తున్న సిబ్బందిని హన్మకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ రైతులు ఈ ఉదయం అడ్డుకున్నారు. తమకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని , ఈ విషయంలో తాము కోర్టు నుండి స్టే తెచ్చుకున్నామని సర్వే సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. కోర్టు స్టే అమలులో ఉన్నప్పటికీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు సర్వే నిర్వహించడం సరికాదని వారు నిరసన చేయడంతో సర్వే సిబ్బంది అక్కడి నుండి వెనుదిరిగి వెళ్లిపోయారు.

పీటీసీ, వరంగల్

**పీఎం శ్రీ**

ప్రధానమంత్రి శ్రీ పథకం కింద పాఠశాలల్లోని పిల్లల ఆరోగ్యం , యోగపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపికైన ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసి , విద్యార్థులకు అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలోని 16 పాఠశాలల్లో పీఎంశ్రీ కింద త్వరలోనే క్రీడా శిక్షకులతో పాటు , యోగ శిక్షకున్ని నియమిస్తామని తెలియజేశారు.

**పీటీసీ, ఆసిఫాబాద్**

**సిరిసిల్లా**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఈనెల 4న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు , ఆ సంస్థల సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ జేజే థెరీస్సా ఒక ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 9వ తరగతి వరకు ప్రస్తుత విద్యాసంవత్సరంలో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి , అర్హత గల విద్యార్థులు, తల్లిదండ్రులు 4వ తేదీ ఉదయం 10 గంటలకు చిన్న బోనాల గ్రామంలోని గురుకుల పాఠశాలకు రావాలని సూచించారు.

పీటీసీ, సిరిసిల్ల

**సంజయ్ కుమార్**

ఆరు రాష్ట్రాల్లో వేర్వేరుగా అమలవుతున్న పదో తరగతి , ఇంటర్మీడియట్ బోర్డులను విలీనం చేయాలని కేంద్ర పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమారు కోరారు. నిన్న హైదరాబాద్ సందర్శనలో ఆయన పలు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, మణిపూర్ లో పదో తరగతి బోర్డులున్నాయని, వీటితో గందరగోళం ఏర్పడుతోందన్నారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ బోర్డుల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు జాతీయ పరీక్షల్లో అర్హత సాధిస్తున్నారని పేర్కొన్నారు.

డెస్క్

**సజ్జనార్**

అవినీతి అక్రమాలు , నేరాలను నియంత్రించే క్రమంలో విజిలెన్స్ శాఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తే పారదర్శకత , ఉత్పాదకత పెరుగుతాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. హైదరాబాద్ లో జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ... అవినీతి , అక్రమాలు తగ్గాలంటే వ్యవస్థలో మౌలిక మార్పులు అవసరమని పేర్కొన్నారు.

డెస్క్